సుఫల అక్షరం
www.aksharamtelugudaily.com
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
ఆదివారం 14 జూలై 2024 పేజీలు : 4

## నైనీ తవ్వకాలకు తొలగిన అడ్డంకులు

- కేసీఆర్ తొమ్మిదేళ్లలో పాలన పూర్తి వైఫ్యలం..
- 8 నెలల్లో అన్ని అనుమతుల సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వం..
- అన్నీ తానై పర్యవేక్షించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క..
- త్వరలో నైనీ బ్లాక్ లో ఉత్పత్తి ప్రారంభించనున్న సింగరేణి...
- సింగరేణి భవిష్యత్తుకు భరోసా డిప్యూటీ సీఎం భట్టి..
- నైనీ కోసం పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నాలు..
- రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పలుమార్లు ఉన్నతస్థాయి సమీక్ష..



2 లో..

# యువతకు సంకెళ్లు వేస్తున్న సెల్ ఫోన్







నేటి తరం యువతకు సెల్‌ఫోన్ సంకెళ్లు వేస్తుంది. యువతలో ఆధునికత అరుదైన రుగ్మతను తెచ్చిపెట్టింది. యువతరంపై స్మార్ట్‌ఫోన్ ప్రభావం ఎక్కువగా పడుతుంది. సమాచార మార్పిడి, భావ ప్రకటన, స్వేచ్ఛ తదితర అంశాలలో సామాజిక మాధ్యమం కీలకపాత్ర పోషిస్తుంది. విజ్ఞానాన్ని పెంచడంతో పాటు అంతే అనార్థన్ని తెచ్చిపెడుతోంది. నేటి యువత సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, స్నాప్‌చాట్‌లకు బానిసలవుతున్నారు. కొంతమంది వాటిని మోసాలు, బ్లాక్ మెయిల్ చేసేందుకు వినియోగిస్తున్నారు. ఈతరం సోషల్ మీడియాలకు బానిసలుగా మారడంపై మానసిక నిపుణుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. సామాజిక సాధనాలకు బానిస అవుతున్న యువత రోజంతా భోజనం లేకున్నా భరించగలుగుతున్నారు. కానీ ఐదు నిమిషాలు ఇంటర్నెట్ అందుబాటులో లేకుంటే అసహనానికి గురవుతున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా ఓ చేయి స్మార్ట్‌ఫోన్ పైనే ఉంటుంది. షేరింగ్ , లైక్, కామెంట్, ఈ క్షణం ఇదే ప్రపంచంగా యువత, పెద్దలు గడిపేస్తున్నారు. ఇందులో మంచికంటే చెడువైపు మొగ్గుచూపే వాటి సంఖ్య అధికంగా ఉండడమే ఆందోళన కలిగించే అంశం, రోజుకు గంట నుండి పది గంటల వరకు కాలక్షేపం చేస్తున్న వారి సంఖ్య 90శాతం వరకు ఉంది. ఈ నేపథ్యంలో యువతలో చోటుచేసుకుంటున్న సెల్ సంకెళ్లపై అక్షరం న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం..

● రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /(అక్షరం న్యూస్ )

2లో..



ఆయన మాటే ఒక శాసనం..

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఘనత మంత్రి తుమ్మల దే

అభివృద్ధి పనుల కోసం పరుగులు పెట్టించే నేతగా మంత్రి తుమ్మలకి పేరు

జలాశయాలు, రహదారులు అభివృద్ధిలో తుమ్మల దే పైచేయి

# తుమ్మల మార్క్..

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్): ఆయన మాటచ్చిడంటే మా మాటకు తిరుగుండదనేది నగ్నసత్యం.. ఆయన ఇచ్చినహామీలను అమలు చేసేందుకు నిరంతరం పరితపిస్తూ ఒక్కొక్కటి అమలుకు శ్రీకారం చుడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన మార్క్ చూపించి నాటి నుంచి నేటి వరకు ఆయన ఎక్కడుంటే అక్కడ అభివృద్ధి అనేది నానుడి... ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మల నాగేశ్వరరావు వేసిన శిలాఫలకాలు అందరికి కన్పిస్తుంటాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాయకన్‌గూడెం నుంచి మొదలుకుంటే వాజేడు, వెంకటాపురం వరకు తుమ్మల చేసిన అభివృద్ధిని అధికారంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా

మిగతా 3 లో..



## కమనీయం రమణీయం శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం

- భక్తుల "గోవింద నామస్మరణతో" మార్మోగిన యాగమండపం
- 75 మంది దంపతులతో శ్రీ సుదర్శన పాశుపత సహిత లక్ష్మీనారాయణ, నవగ్రహ హెూమాలు శ్రీ కాలచక్ర యాగశాల దర్శించుకున్న లింగ అఘోరాలు.

2లో..

## తల్లాడలో స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి శిశువు మృతి..





నొప్పులు వస్తున్నా సమయంలో నిర్లక్ష్యం చేసిన స్టాఫ్ నర్స్, సిబ్బంది..

మెరుగైన వైద్యం కోసం తల్లిని ఖమ్మం తరలింపు..

తల్లాడ ప్రభుత్వ ఆసుపత్రిలో బయటపడ్డ మూడో ఘటన..

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్): స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి నిండు ప్రాణం గాల్లో కలిసిన హృదయ విధాకర సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన దడిపల్లి అశోక్, అతని భార్య లావణ్య నిండు గర్భిణి. ఆమెకు నొప్పులు రావడంతో శుక్రవారం ఉదయం 10 గంటలకు తల్లాడ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రికి కాన్పు కోసం తీసుకొచ్చారు.

3లో..

# నైనీ తవ్వకాలకు తొలగిన అడ్డంకులు



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** తెలంగాణకు ఉద్యోగ, ఉపాధితో పాటు సిరులు కురిపించే సింగరేణి భవిష్యత్ విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వంపై ప్రత్యేక దృష్టిసారించింది. సింగరేణి కేంద్రమైన ఖమ్మం జిల్లాలో జన్మించి.. పీపుల్స్ మార్చ్ పేరుతో సింగరేణి జిల్లాలో సుదీర్ఘ పాదయాత్ర చేసిన భట్టి విక్రమార్క ఇంధనశాఖతో పాటు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోవడంతో సంస్థ దశ తిరిగింది. దేశవ్యాప్తంగా బొగ్గు అవసరాలు తీరుస్తున్న సింగరేణి.. తన చరిత్రలో తొలిసారి రాష్ట్రం బయట బొగ్గు వెలికితీత చేపడుతోంది. ఒడిశాలోని నైనీ బొగ్గుగనిలో తవ్వకాలను త్వరలో చేపట్టేలా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం-కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సింగరేని అవసరాలు, బొగ్గు నిల్వలు వంటి అంశాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించారు. సింగరేని మనుగడ కోసం తాడిచెర్ల బ్లాక్ -2, నైనీ బొగ్గు గనుల తవ్వకాలు వెంటనే చేపట్టేందుకు అనుమతుల కావాలని కోరుతూ.. అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై అప్పటి కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందించారు. తాడిచెర్ల, నైనీ బొగ్గు గనుల తవ్వకాల విషయంలోనూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా రాష్ట్రానికి చెందిన కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క బొగ్గు గనుల కేటాయింపులో సింగరేణికి న్యాయం చేయాలని ప్రత్యేకంగా కోరారు. దీనిపై కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ నైనీ బ్లాక్ విషయంలో వీలైనంత త్వరగా అటవీ భూమి బదలాయింపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే సింగరేణి నైనీ బ్లాక్కు సంబంధించి స్టేజ్-2 అనుమతులతో పాటు వన్యప్రాణి సంరక్షణ ప్రణాళికకు ఆమోదం లభించినందున.. వీలైనంత తర్వగా అటవీ భూమిని కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం ఉదయం ఒడిశా రాష్ట్రంలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాజీని కలిశారు.

– ఒడిశాలో సింగరేణికి నైనీ ప్రాజెక్టునుతెలంగాణకు కేటాయించి దాదాపు పదేళ్ల అవుతోంది. బీఆర్ఎస్ సర్కార్ నుంచి ముఖ్యమంత్రికానీ, సంబంధిత మంత్రులు కానీ.. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు పనుల కోసం ఏ ఒక్కరినీ కలవలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేసీఆర్ కు ఆయన సర్కార్ కు ఉన్న నిబ్బద్ధతకు ఇదొక నిదర్శం మాత్రమే.

–కాంగ్రెస్ ప్రభుతంవ అధికారంలోకి వచ్చిన వెంటనే సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం, సంస్థ అభివృద్ధి కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిల్లీకి ఒడిశాకు ప్రత్యేకంగా వెళ్లి.. తవ్వకాల కోసం అనుమతులు సాధించారు.

–నైనీ విషయంలో అటవీ భూములు, చెట్ల గణన, తొలగింపు, హై టెన్షన్ లైన్ మళ్లింపు, సింగరేణి ప్రారంభించాలనుకుంటున్న పవర్ ప్లాంట్ కోసం భూమి తదితర అన్నింటిపైనా సమగ్రమైన విజ్ఞప్తి చేశారు. దీనిపై ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి సానుకూల స్పందనతోపాటు అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లడంతో సింగరేణి నైనీ నుంచి మరో మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభం కానుందని అధికార వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సింగరేణిపై రాష్ట్ర ప్రభుత్వం.. ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి చూపుతున్న చొరవపై సింగరేణి వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# కమనీయం రమణీయం శ్రీ భూనీళ సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**నాగర్ కర్నూల్ జూలై 13(అక్షరం న్యూస్):** లోక రక్షకుడు,కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల నివాసుడు, భగవాన్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రీ భూనీళ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం భక్తుల గోవింద నామస్మరణ మధ్య వైభవంగా కమనీయంగా రమణీయంగా వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రచరణల మధ్య శనివారం జరిగింది. జిల్లా కేంద్రంలోని హౌంనగర్ కాలనీలో 83వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవ కార్యక్రమంలో శ్రీ కాలచక్ర ప్రధానయాగశాల ముందు ప్రతిష్టను శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వేదమంత్రచరణల మధ్య చేశారు. శనివారం నాడు భక్తులైతే సామూహికంగా ప్రత్యేక హోమాలు శ్రీ సుదర్శన పాశుపత సహిత లక్ష్మీనారాయణ హోమాలు నవగ్రహ హోమాలు వేద బ్రాహ్మణులతో శాస్త్ర రక్తంగా నిర్వహించారు.పరమశివుడు నో ప్రసన్నత చేసుకొనుటకు పాశుపత వేదమంత్రచరణల మధ్య సుదర్శన హోమం 75 మంది దంపతులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనుకున్న కార్యనిర్ణయం శీఘ్రంగా సాధించుటకు సుదర్శన హోమాన్ని నిర్వహిస్తారని, మానవులకు జన్మరత్న గోచార రీత్యా నవగ్రహాలు సంతృప్తి చెంది దోష పరిహారం జరిగి జీవనయానంలో ఇతోధికంగా తోడ్పడతాయని అన్నారు. ఐశ్వర్యం,విజ్ఞానం,బుద్ధి శౌర్యం,ప్రసన్నత కార్యసిద్ధి కొరకు ఎంతో ఈ హోమాలు సహకరిస్తుందని అన్నారు, గ్రహాల అనుకూలతకు, భయభీతులు పోవడానికి,శత్రు సంహారానికి,శత్రువులపై విజయం సాధించడానికి తదితరకారణాలతో అయుతచండి,అతిరుద్ర యాగాన్ని చేశారు.ఈనెల 7నుండి 21 వరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం అయుత చండీ,అతి రుద్రం,శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 83వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా నిరంతరం జరుగుతున్నటువంటి యాగశాల కార్యక్రమాలను బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.7రోజు శనివారం నాడు ఉదయం గోపూజ, యాగశాల ప్రదక్షిణ మొదలు అత్యంత వైభవంగా వేద హోమాలు,చండీహో మాలు, రుద్రహోమాలు,రామాయణం భాగవత సుందరకాండ చతుర్వేద హోమాలు 800 వందల వేద బ్రాహ్మణులచే సామవేదయజుర్వేద, ఆధర్వణ,వేద ఋగ్వేద, ఋత్వికులు వేద మూర్తులైన బ్రాహ్మణులతో వేద మంత్రోచరణాల మధ్య వైభవంగా నిర్వహించారని శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ అన్నారు.అదేవిధంగా నిత్యము జరిగేటటువంటి సామూహిక హోమాలలో భాగంగా సంతాన ప్రాప్తికి పుత్ర కామేష్టి హోమాలు 22 మంది దంపతులతో నిర్వహించారు. కాశీ నుండి బయలుదేరి శ్రీశైలం వెళ్తున్న లింగ అఘోరాలు శ్రీకాళ చక్ర యాగశాల ప్రత్యేక పూజలను దర్శించి,భక్తులకు ఆశీర్వచనం చేశారు.సాయంత్రం ఎంతో వైభవంగా శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం వేలాది భక్తుల మధ్య గోవింద నామస్మరణల తో శాస్త్రువక్తంగా ప్రత్యేక కైంకర్యాలతో నిర్వహించారు. శ్రీవారి కల్యాణోత్సవం లోక కళ్యాణార్థమై విశ్వశాంతి కొరకు నిర్వహిస్తున్నట్లు అన్నారు. జై గోవిందా జై గోవిందా అనే నామ స్మరణ చేస్తూ భక్తి శ్రద్ధలతో పూజలో భక్తులు



పాల్గొన్నారు. ప్రత్యేకంగా తయారుచేసిన లడ్డూలను భక్తులకు అందజేశారు.పూజ అనంతరం బ్రాహ్మణులు భక్తులందరికీ వేద ఆశీర్వచనాలు,ప్రసాదాలు అందజేశారు.ఈప్రాంత భక్తులు హోమయాగల నిర్వహణకు ద్రవ్యం,వస్తువులు,ధనం,యాగ శాల సేవరూపేనా శ్రీకాళచక్ర మహాయాగానికి భక్తులు సహకరించాలన్నారు.అతి రుద్ర,చండి, అన్నప్రసాదనికి, ఇతర హోమాలకు సహకరించిన దాతలకు,సేవాకర్తలకు యువత,పురుష,మహిళ భక్తులందరికీ స్వామివారి ఆశీర్వాద అనుగ్రహ భాషణం చేశారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఈరోజు 9వేల మంది పైగా అన్న ప్రసాదం స్వీకరించారు.ఈనెల 14న అదివారం నాడు ఉదయం శ్రీ సూర్య సరస్వతి హోమంలో సూర్య నమస్కారములు,పుత్ర కామేష్టి హోమాలు, సాయంత్రం 6గంటలకు జ్ఞాన సరస్వతి అమ్మవారి కటాక్షాలు పొందుటకు 8సంవత్సరాల లోపు ఆడపిల్లలకు బాల పూజలు,సహస్ర జ్యోతిర్లింగార్చన వేద మూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సాయంత్రం వేళలో చిన్నారులు పుస్తకాలు పెన్నులు బలపాలు,పలకలు వెంట తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలలో భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన అన్నారు.

## యువతకు సంకెళ్లు వేస్తున్న సెల్ ఫోన్

(మొదటి పేజీ తరువాయి)

**రోజంతా వీడియో గేమ్‌లతోనే.. యూట్యూబ్ లతోనే.:**

కొందరు సామాజిక మాధ్యమాల్లో ముందుకెళ్తుంటే మరికొందరు వీడియో గేమ్స్‌తో, యూట్యూబ్ లతో కాలం గడిపేస్తున్నారు. వీడియో గేమ్‌లో నిమగ్నమయితే పరిసరాల్లో ఏం జరుగుతుందో తెలియనంతగా లీనమైపోతున్నారు. ఆటల్లో మునిగి ఆత్మహత్యల వరకు వెళ్తున్నారు.

**అధికమవుతున్న నెట్ వినియోగం..:**

గతంలో నెట్ దొరకాలంటే కనానా అవస్థలు పడేవారు.. ప్రస్తుతం త్రీ జీ ఫోర్‌జీ, ఫైజీ సేవలతో పాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ డెటా ప్యాకెజీలు దొరకడంతో నెట్ వినియోగం పెరిగిపోతుంది. యువత చాటింగ్ , వీడియో కాలింగ్‌కు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. వాట్సాఫ్, ఫేస్‌బుక్, ట్విట్టర్ నుండి మరికొన్ని సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో అవి ఇవి అని లేకుండా యువత తమకు నచ్చినట్లు షేర్ చేసుకుంటున్నారు.

**ఇంట్లో కనబడని సందడి.. :**

ఉమ్మడి కుంటుంబం భారతీయుల ప్రత్యేకం. ఒకప్పుడు రాత్రి భోజనాలు అ-య్యాక అంతా ఓ చోట కూర్చొని కబుర్లు చెబుకునేవారు. ఇంట్లోనలుగురు ఉన్నా ఇళ్లంతా సందడిగా కనిపించేది. ఇప్పుడు నలుగురు ఉన్న చోట కూడా మౌనం రాజ్యమేలుతుంది. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే ఎవరి లోకంలో వారు తెలియాడుతున్నారు. యువతకు లైక్‌లు, కామెంట్‌లు, టిక్‌ట్యాక్ లే జీవితంగా మారిపోయింది.

**తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.:**

పిల్లలు నిత్యం, ల్యాబ్‌ట్యాబ్‌లు, సెల్‌ఫోన్‌లతో గడుపుతున్నారు. ఆ సమయంలో ఇబ్బంది కలిగిస్తే కోపంతో ఊగిపోతారు. చదువును సైతం నిర్లక్ష్యం చేస్తారు. కొంతమంది తల్లిదండ్రులను కూడా ఎదిరిస్తారు. చాలా మంది విజ్ఞానం కోసం వినియోగించకుండా కొత్తపరిచయాలు, కొత్త స్నేహం కోసం వెతుకుతుంటారు. ఇలాంటి వారిపట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ మంది అర్ధరాత్రి వరకు చదువు కంటే చాటింగ్‌కే ప్రాధాన్యమిస్తున్నారు. తమ పిల్లలు గదిలో అర్ధరాత్రి వరకు లైట్ వెలుగుతుంటే బిడ్డ చదువుకుంటున్నారని తల్లిదండ్రులు మురిసిపోతుంటారు. ఫలితాలు చూస్తే ఆలా ఉండవు. వస్తువులు కొనివ్వడంతోనే తమ పనైపోయిందని భావిస్తున్న తల్లిదండ్రులు వాటిని వారు ఎందుకు ఉపయోగిస్తున్నారని పట్టించుకోవడం లేదు. మనకు తెలియకుండానే మన పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని మానసిక వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**బయటపడేందుకు ఏం చేయాలి..:**

ఫోన్‌ను ఏ సందర్భంలో ఎక్కువ సేపు వాడుతున్నామనే విషయాన్ని చెక్‌చేసుకోవడం, సామాజిక మాధ్యమాల యాప్స్ ను ఫోన్ నుంచి డీ ఇన్‌స్టాల్ చేయడం రోజులో కొంతసమయమైనా ఫోన్‌ను స్విచ్‌ఆఫ్ చేసి ఉంచడం, మనుషులతో ముఖాముఖి మాట్లాడడానికి చాటింగ్‌లో మాట్లాడడానికి గల వ్యత్యాసాన్ని గుర్తించడం, పడుకునేటప్పుడు, భోజనం చేసేటప్పుడు, వాష్-రూమ్‌లో ఫోన్ వాడకుండా ఉండడం. ఫ్రెండ్స్‌తో కాలక్షేపం చేయడం, ఆటలు ఆడడం వల్ల కొంతైనా సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటారు.

## ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు



**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 13 (అక్షరం న్యూస్):** అనుమతులకు మించి అక్రమంగా మోయతుమ్మెద వాగులో నుండి ఇసుక తవ్వకాలు చేసి లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపిస్తూ తిమ్మాపూర్ మండలం రేణికుంట వాగులో నిరసనకు దిగారు గ్రామస్తులు.. ఇటీవల ప్రభుత్వ అనుమతులతో ఇసుక తవ్వకాల విషయంలో టెండర్ వేయగా అనుమతుల ప్రకారం ఇప్పటికే సదరు కాంట్రాక్టర్ ఇసుక తవ్వకాలు జరిపి డంపింగ్ చేసిన ఇసుకను వివిధ ప్రాంతాలకు తరలించారు. కొద్దిరోజుల క్రితం టెండర్ సమయం మిగిసిన కాంట్రాక్టర్ మాత్రం యధావిధిగా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపి లక్షల సొమ్ము కుడబెట్టుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలే వర్షాలు పడక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అనుమతులకు మించి ఇసుక తవ్వకాలు జరిపితే భూగర్భ జలాలు అడుగంటిపోయి పోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/ జూలై -13 (అక్షరం న్యూస్):** ఎన్నారై పాలసీ తో కూడిన గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని టిపిసిసి ఎన్ఆర్ఐగల్ఫ్ సెల్ తోట దర్మేందర్ శనివారం ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందచేసారు పర్యటనలో భాగంగా ఆది శీను రావడంతో వారికి అందచేసారు గల్ఫ్‌కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్‌తో కూడిన ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని . గల్ఫ్‌లో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, విదేశాలల్లో వివిధ కారణాలతో ఉండిపోయిన వారిని స్వదేశానికి రప్పించి ఉపాధి, వైద్య, విద్య సదుపాయాలు కల్పించాలని . రాష్ట్రా నికి చెందిన సుమారు 15లక్షల మంది గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వలస వెళ్లారని ప్రతీ ఏడాది రూ.500కోట్ల బడ్జెట్ కేటాయించాలని . గల్ఫ్ బాధితులకు సబ్సిడీతో రుణాలు ఇచ్చి ఉపాధి కల్పించాలని., రేషన్ కార్డుల నుండి, ఓటర్ లిస్ట్ నుండి గల్ఫ్ కు వెళ్లిన వలస కార్మికుల పేర్లు తొలగించవద్దన విదేశాల నుండి వాపస్ వచ్చినవారు జీవితంలో స్థిరపడటానికి పునరావాసం, పునరేకీకరణ కొరకు ప్రత్యేక పథకాల రూపకల్పన చేయాలని, జైళ్లలో మగ్గుతున్న ప్రవాసులకు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

# బీజేఎంసీలో లీకేజీలపై ప్రత్యేక దృష్టి : మేయర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 13/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రైనేజీ లీకేజీలను పరిష్కరించేందుకు అధికారులతో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని పాత మసీదు ప్రాంతంలో మజీద్ ముందు డ్రైనేజీ లీక్ అయ్యి రోడ్డు మీద మురికి కాలువ పారుతుంది. దీంతో ప్రజలు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని మేయర్ అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె డ్రైనేజీ లీకేజీలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో లీకేజీలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. డ్రైనేజీ నీటి కారణంగా ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

**-డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 13/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్నామని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం 15 వ వార్డు శాంతి నగర్ కాలనీలో సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్లో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిని ప్రత్యేకంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కాంట్రాక్టర్లు చేపట్టే పనుల్లో నాణ్యతే ప్రధాన ప్రామాణికంగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టింకు రెడ్డి, నాయకులు దశరథ్, కుమార్ యాదవ్, కాలనీ అధ్యక్షుడు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ రామకృష్ణా రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 13/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయనతో పాటు మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కే.రామకృష్ణారెడ్డి, చేరారు. మరిన్ని చేరికలు మున్సిపాలిటీ నుంచి ఉంటాయని ఆయన తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి కాంక్షిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ వెన్నంటే ఉండి పని చేస్తామని రామకృష్ణ రెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 13/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కార్పోరేషన్లో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

# మిస్ ఫైరింగ్

**- ఐదవ అంతస్తులోని ఓ ఇంట్లోకి చొచ్చుకెళ్లిన బుల్లెట్**
**- తప్పిన ప్రాణాపాయం**





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 13/ అక్షరం న్యూస్ :** ఆర్మీ ఫైరింగ్ లో మిస్ ఫైర్ అయిన సంఘటన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బైరాగిగూడలో చోటుచేసుకుంది. దీంతో బులెట్ ఓ అపార్టుమెంట్‌లోకి తీసుకువచ్చి ఐదవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ కిటికి లో నుంచి బెడ్‌రూమ్‌లో బుల్లెట్ పడింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఒక్కసారిగా బుల్లెట్ వచ్చి ఇంట్లో పండటంతో ఇంట్లోని కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.

# సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన అంతారం నరేష్ కుమార్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 13/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు నాయకుడు అంతారం నరేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అంతారం నరేష్ కుమార్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పార్టీ మారడంతో ఆయనతో పాటే తాను పార్టీ మారుతున్నానని వివరించారు.